నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

గణితం నాగరికతకు అద్దం లాంటిది



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గణితం నాగరికత సమాజంలో ఒక అద్దం లాంటిది అని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాలలోని గణిత అధ్యాపకులను శాలువతో మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గణితం నాగరికతకు అద్దం లాంటిదని భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు అమ్మ వంటిదని అందుకే గణితాన్ని సైన్సులకు మహారాణిగా పిలుస్తారని, గణితం లేకుండా ఈ సమాజం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని, అన్ని సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు ఉపకరిస్తూ ముందుకు వెళ్లడానికి గణితం ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ గీతాదేవి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు పరిశోధకులు పుణికిపుచ్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐఐటీ- నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని ,వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్,రాఘవేంద్రరావు, సతీష్ రెడ్డి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం



నవతెలంగాణ - మహమ్మదాబాద్

గణితం ఆలోచన విధానాన్ని పెంపొందిస్తుందని, అర్థం చేసుకుంటే గణితంలో అంతులేని మార్కులు సాధించవచ్చు అని గణితం ఉపాధ్యాయుడు విజయనంద్ రెడ్డి అన్నారు.శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మహమ్మదాబాద్ రాజుమండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు విజయానంద్ రెడ్డి మాట్లాడుతూ. రామానుజన్ గారి జీవిత చరిత్ర మనకు ఎన్నో విషయాలు నేర్పుతుందని.విద్యార్థులు గణితం అనే భయాన్ని తొలగించుకుని దాని పట్ల మక్కువ కిఏర్పరచుకొని సాధన కొనసాగిస్తే గణితం చాలా సులువుగా వస్తుంది తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు విజయానంద రెడ్డికి, ఇదే పాఠశాలలో పనిచేసిన విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు జి చెన్నకేశవులును ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గణిత టాలెంట్ టెస్ట్ లో ప్రతిభాపరిచిన కనబరిచి సురేష్ అనే విద్యార్థికి 500 రూపాయలను బహుమతిగా ఇచ్చారు. . మండల స్థాయి గణిత క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం అందించారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి,బాలరాజు ,కమిటీ సభ్యులు ముంతాజ్ మ,రాజేశ్వర్, శ్రీరాములు,శీను గిరిధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట : మండల కేంద్రంలో వున్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా శ్రీనివాస రామానుజ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం ఉంచి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన ఉపన్యాసం రంగోలి పోటీలు నిర్వహించారు. పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గణితం ఉపాధ్యాయురాలను సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి ఉపాధ్యాయులు వేంకటేశ్వర్లు కిరణ్ కుమార్ అశోక్ తదితరులు వున్నారు.

నర్వ: మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా సాధించి,ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ అన్నారు.శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ ఆయన గణిత రంగానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.అపార ప్రతిభాపాటవాలతో గణిత శాస్త్రంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనిపెట్టిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్,ఉపాధ్యాయులు నాగలక్ష్మిహరి శంకర్, కురుమూర్తి మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

జూరాల సాగునీటిని విడుదల చేయాలి...



నవతెలంగాణ- పెబ్బేరు

జూరాల ప్రధాన ఎడమ కాల ద్వారా రైతులకు నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని పెబ్బేరు మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీపీ శైలజ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని సూచించారు, గ్రామాలలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. ప్రధానంగా జూరాల నీటి విడుదలను ఆపడంతో ఆరుతడి పంటలైన పచ్చిమిర్చి పంట ఎండిపోతుందని పెంచి కలపాడు సర్పంచ్ గోవింద నాయుడు ,జనంపల్లి సర్పంచ్ రాజా వర్ధన్ రెడ్డిలు సభ దృష్టికి తెచ్చారు. గుమ్మడం గ్రామంలో తీవ్రమైన కరెంటు సమస్య ఉందని ఆ గ్రామ సర్పంచ్ సువర్ణ సభ దృష్టికి తెచ్చారు. రాంపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో జాప్యం జరుగుతుందని ఆ గ్రామ సర్పంచ్ బసవరాజు ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తహసీల్దార్ లక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం 12:15 నిమిషాలకు దాచె లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ విందు కార్యక్రమం ఏర్పాట్లు చేసినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్లు, వనపర్తి నియోజకవర్గం లోని మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు,జడ్పిటిసిలు ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరవుతున్నారని నియోజకవర్గంలోని క్రిస్టియన్ మత పెద్దలు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

అలరించిన క్రిస్మస్ సెలబ్రేషన్స్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం వెంకటేశ్వరకాలనీలోగల డ్యూరో కిడ్స్ ప్లే స్కూల్లో శుక్రవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అలగల ఎడ్యూకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు ఎ.టైటస్ రాజేందర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆకట్టుకున్నాయి. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కల్వరి ఎంబీ మాజీ వైస్ చైర్పర్సన్ ఎస్ఎస్.మేరిడేవిడ్ ,సొసైటీ వ్యవస్థాపకుడు టైటస్ రాజేందర్, ప్రిన్సిపాల్ గౌరి, : టీచర్లు హుమేరా బేగం, అలివేలు, సంధ్య, లలిత, శిరీషా, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీల బహిష్కరణపై బగ్గుమన్న పాలమూరు

- ఐదు జిల్లాలోనూ... ఆగ్రహావేశాలు
- కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా నినాధాలు
- సీపీఐ(ఎం),సీపీఐ, ప్రజాపంథా, ఐక్య పోరాటం
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కలిసి వచ్చిన కాంగ్రెస్



మహబూబ్‌నగర్‌లో..



నగర్‌కర్నూల్‌లో..

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు అప్రజాస్వామికం. ప్రజా సమస్యలను అడిగిన ప్రతిపక్షాలకు చెందిన ఎంపి అభ్యర్థులను పార్లమెంటు నుండి గెంటేశారు.ప్రజల చేత ఎన్నుకోబడిన వారు ప్రజాసమస్యలపై నిలదీస్తే... ప్రజా ప్రతినిధులపై ఉక్కుపాదం మోపుతున్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాసే... కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) , సీపీఐ, ప్రజాప్రంథా, కాంగ్రెస్‌లు తెలంగాణ చౌరస్తా దగ్గర గంటన్నర సేపు ఆందోళన నిర్వహించారు. అప్రస్వామికంగా పార్లమెంటు సభ్యులను తొలగించడం రాజ్యాంగ విరుద్ధం అని హెచ్చరించారు. బీజేపీకి మొదటి నుండి ప్రజాసామ్యం నమ్మకం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. బద్రతావైఫల్యంపై ప్రతిపక్షాలు నిలదీస్తే.. పట్టించుకోకపోవడం దారుణం రాజకీక పార్టీల నాయకులు అన్నారు. ఉమ్మడి జిల్లాలో నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. ముఖ్యంగా 10 ఏళ్లుగా బీజేపీ ఏలుబడిలో రాజ్యాంగాన్ని అపహస్యం పాలు ఎలా చేసిందో ఉదహరించారు. కులమతాలను పెంచి పోషిస్తూ...పబ్బం గడుపుకోవడం అత్యంత దారుణం అన్నారు. వనపర్తి పట్టణ కార్యదర్శి కురుమయ్య, ముఖ్య అతిధులుగా జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట అంజనేయులు, సీపీఐ(ఎం) పట్టణ కమిటి సభ్యులు గంధం మధన్, పరమేశ్వరాచారి, గట్టయ్య, బీసన్న, కురుమయ్య, గద్వాల నుంచి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సీపీఐ నాయకులు అంజనేయులు, సీపీఐ(ఎం) నాయకులు నర్సింహలు ఉన్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, జిల్లా నాయకలు పాదిల రామయ్య, మహబూబ్‌నగర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా నాయకలు కురుమూర్తి, సత్యయ్య, దీప్లానాయక్, చంద్రకాంత్, జగన్, రాజ్‌కుమార్, ప్రశాంత్, భరత్, కాంగ్రెస్ నాయకులు ఒబెదుల్లా కోత్వాల్, ఎన్‌పి వెంటకేష్, సిపిఐ నాయకలు బాలకిషన్, ప్రజాపంథ నాయకులు వెంకటేష్‌లు ఉన్నారు. గద్వాలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటరాంరెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



వనపర్తిలో.



గద్వాలలో..



నారాయణపేటలో..

అభ్యర్థులు ఎన్నికల ఖర్చులజమలు చూపించాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఈనెల 29 నాటికి ఎన్నికల పూర్తి ఖర్చులకు సంబంధించిన వివరాలను అకౌంట్లతో సహా సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు అన్నారు. శుక్రవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు అసెంబ్లీ నియోజక వర్గాల వ్యయ పరిశీలక బృందాలతో అకౌంట్ల సమర్పణ విషయమై సంసిద్ధత సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 29 న అభ్యర్థులు వారి ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలను తయారుచేసి ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉన్నందున, ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో వీటిని ఖరారు చేసి ఈసీఐ వెబ్సైట్లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అసెంబ్లీ ఎన్నికలలో పోటి చేసిన అభ్యర్థులందరు ఈనెల 28 వ తేదీ వరకే అన్ని ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలను, బిల్లులతో సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థులు వారి ఖర్చుల వివరాలను అకౌంట్లు సమర్పించనట్లయితే 6 సంవత్సరాల వరకు వారు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అర్హత ఉండదని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులందరూ ఫారం 1 నుండి 5 వరకు, అలాగే షెడ్యూల్ 1 నుండి పదం 11 వరకు వారు చేసిన ఖర్చుల వివరాలను అకౌంటులతో సహా సమర్పించాలని కోరారు. మహబూబ్ నగర్, జడ్చర్ల ,దేవరకద్ర అసెంబ్లీ నియోజక వర్గాల లో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులు, నియోజకవర్గం ఎక్సపెండించర్ బృందం హాజరయ్యారు. జిల్లా వ్యయ నిర్వహణ నోడల్ అధికారులు, డీపీఓ సుధాకర్, జిల్లా ఆడిటర్ అధికారి శ్యాంసుందర్ ప్రసాద్ తదితరులు అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల సమర్పణలో సందేహాలను నివృత్తి చేశారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన బంక శంకరమ్మ(45) అనారోగ్యంతో మరణించారు. శంకరమ్మ(45) మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కల్లేపల్లి గ్రామ సర్పంచ్ బాలమణి చిన్నశ్రీశైలం, ఎంపీటీసీ రఘునందన్, పలుగుతాండ సర్పంచ్ రాంగోపాల్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీను, ప్రతాప్, బండ శ్రీను, అశోక్, శ్రీను, పర్వతాలు, మున్నా, యాదగిరి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే హెరిటేజ్ లక్ష్యం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

ప్రతి పాడి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడమే హెరిటేజ్ లక్ష్యమని హెరిటేజ్ రీజినల్ హెడ్ సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మహమ్మదాబాద్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో పాడి రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పాడిరైతులనుద్దేశించి మాట్లాడుతూ ... హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలు సద్వినియోగం చేసుకొని పాడి సంపదను పెంపొందించుకొవాలని సుచించారు .పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని రైతులకు సూచించారు. అందుకు హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని హెరిటేజ్ ద్వారా పాడి రైతులకు పశువుల దాణా , క్యాల్షియం ,మినరల్ మీక్షర్, నట్టల నివారణ మందులను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల అరోగ్యం పట్ల నిపుణులైన డాక్టర్ల ద్వార ఉచిత సూచనలు సలహాలు పొందవచ్చని తెలిపారు అందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఆయన అందించారు.రైతులు తమ తమ గేదెలకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నంచర్ల హెరిటేజ్ డైరీ మేనేజర్ హాజి షరీఫ్ ,సూపర్ వైజర్ చిన్నయ్య పాలసేకరణ ప్రతినిధి మున్నూరు బలయ్యపాడి రైతులు పాల్గొన్నారు.



బీజేపీ దుష్ట విధానాలు విడనాడాలి

- బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు: వామపక్ష పార్టీలు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్
- ఎంపీల సస్పెండెన్స్‌కు వ్యతిరేకంగా నిరసనలు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావ జాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు దుష్ట విధానాలు ముందుకు తీసుకొస్తుందని వామ పక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. పార్లమెంటులో ప్రతిపక్షాలకు చెందిన 146 మంది ఎంపీలను సస్పెన్షన్ వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు సిపిఐ జిల్లా కార్యదర్శి బాలా కిషన్ సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ప్రజాపంత్ర నాయకులు రామచందర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి అప్ప ప్రజాస్వామిక విధానాలను చేపట్టిందని ,ఎంపీలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి వారి గొంతు నోకడం అప్రజాస్వామి కమన్నారు. పార్లమెంటులో బిజెపి ఎంపీ పాసుతో పార్లమెంట్ హాల్లో జొరబడి నిరుద్యోగము ధరల పెంపుపై మాట్లాడిన యువకుల దాడి ఘటన పార్లమెంటును కుదిపేసిందని .దానికి బాధ్యత వహించి హెూం మినిస్టర్ రాజీనామా చేయాలని వాస్తవ ఘటనలు పార్లమెంటుకు వివరించాలని అడిగిన ఎంపీలను సస్పెండ్ చేయడం అంటే దేశ భద్రతను గాలికి వదలడమెనన్నరు. పార్లమెంటుకు కూడా రక్షణ లేకుండా అభద్రత భావాల్లోకి బిజెపి నెట్టిందని .మోడీ అమిత్‌షా నిర్ణయలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టి లౌకిక విధానాలను వెనక్కి నెట్టి ,దేశ చరిత్రను అశాస్త్రీయంగా తిరగరాయడం ,ధరలను నియ oత్రించక పోవడం, నిరుద్యోగాన్ని తగ్గించకపోవడం. ప్రజలపై భారాలు వేయడము ,ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించడం, సైన్యాన్ని అగ్నిపథ్ తేవడం, మతోన్మాదం పెంచి అమాయకులను బలి తీసుకున్నారని తదితర అప్రజాస్వామికి చర్యలు తీసుకుంటూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్నారని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొబ్బెదుల్ల కొత్వాల్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్పి వెంకటేష్ పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అత్తర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ అంటే ఈ దేశంలో అత్యున్నత చట్టసభలు అని దేశంలోని ప్రజల అంశాలను ఎజెండాపైకి తెచ్చి చర్చించి పరిష్కారం చూపిం చేసిన బాధ్యత ఆ ప్రభుత్వం పై ఉంద న్నారు. ప్రశ్నించే గొంతులను బయటికి పంపించి తమ కార్పొరేట్ వ్యాపారులకు లాభం చేకూర్చేందుకు ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ సాయిబాబా రాము యాదవ్ సీపీఐ(ఎం) నాయకులు ,నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్ ,రాజ్ కుమార్, ప్రశాంతు, ఖయ్యూం, గౌస్ బాయ్, దిప్లానాయక్, సత్యయ్య వరద గాలెన్న , సీపీఐ నాయకులు పరమేశ్వర్ గౌడ్ ,సురేష్, నరసింహులు, రాజు నాయక్, ఆంజనేయులు, సీపీఐ ఎంఎల్ ప్రజా పంత నాయకులు వెంకటేష్, దేవదానం ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.





అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ డీ ఓ సీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీ క్షలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, టీ ఎస్ ఇ డబ్ల్యు ఐ డీ సీ, మున్సిపాలిటీ ఇంజినీరింగ్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత అధికారులను డిపార్మెంట్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. సీసీరోడ్లు, సీసీ డ్రైన్లు, పలు నిర్మాణల పురోగతిశాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యవంతంగా ఉండాలన్నారు. సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు అన్ని పూర్తవ్వాలన్నారు. వివిధ ఇంజినీరింగ్ డిపార్మెంట్ల పరిధిలో కొనసాగుతున్న పనులు వేగవంతంగా జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు మల్లయ్య, డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ ఇంగనీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దానయ్య, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహ, ఇంజనీర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..
హామీలను అమలు చేయాలి



• సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

పానగల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలని అమలు చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. శుక్రవారం పానగల్ మండలంలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల సమావేశం భీమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దాల్ని అమలు చేయాలని అన్నారు . కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతాలు,కులాలు పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జరిగిన ఎన్నికల సమస్యలను సమీక్షించి భవిష్యత్‌లో స్థానిక సంస్థల పైన దృష్టి పెట్టి ప్రజలను చైతన్య వంతులుగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఎం. బాల్యా నాయక్ , సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జములయ్య , సీపీఐ(ఎం) నాయకులు భీమయ్య , శేఖర్ , యాదవ్ , నాగన్న , సాయిలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన స్పై టీమ్



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాకు చెందిన సోలిపూర్ పుల్ల తండాకు చెందిన విద్యార్థి విజయ్ నాయక్ జాతీయస్థాయి క్రీడలు ఎంపికైనందుకు శుక్రవారం బాయ్స్ గ్రౌండ్లో స్పై టీమ్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యా ర్థులు క్రీడలు, రాజకీయాలు, విద్యలో రాణించాలని అన్నారు. తమ చిన్నతనంలో మమ్ములను ఎవరు కూడా ప్రోత్సహించేవారు కాదని , దీంతో మేము వెనకబాటుకు గురయ్యామని, తమలా మీ జీవితాలు కాకూడదని , మీ తరం విద్యార్థులు అన్నిట్లో రాణించాలని ఆకాంక్షించారు. అలాంటి వారికి మేము సహాయం చేయడానికి ఎప్పటికీ ముందు ఉంటామని అన్నారు. అనంతరం విద్యార్థిని సన్మానించారు. టీం ద్వారా సాయి ప్రసాద్ యాదవ్‌కు సహాయం అందించారు. ప్రజలకు హాస్పిటల్ లో ఆర్థిక ఇబ్బం దులు బీదవారికి సహాయం చేయడానికి మా టీం అధినేత సాయి ప్రసాద్ యాదవ్ ఎప్పటికీ ముందుంటాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరియాదవ్, సాయికిరణ్,వంశీ యాదవ్, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం శిబిరం



ఆత్మకూరు : ఆత్మకూరు మండలకేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తలసే మియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్వామి వివేకానంద సేవ సమితి ఉమ్మడి ఆత్మకూరు ఆధ్వర్యంలో , ఆర్యవైశ్య సంఘం, సాయిబాబా క్లినిక్ ,ఆర్ఆర్ ల్యాబ్ సమన్వయంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 74మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తలసేద మియా వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా ఉపయోగపడుతుందని,ప్రాణాపాయం నుంచి రక్షించే వారవుతారన్నారు. రక్తదానం చేయడం మరొకరిని ప్రాణం పోయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వివేకానంద సేవ సమితి సభ్యులు , ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల అందజేత

ఆత్మకూరు/నర్వ : అమరచింత మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు పంపిణీ కానులలను పంపిణీ చేయడం జరుగుతున్నదని, క్రైస్తవ సోదరులు పండుగను సుఖ సంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మండలంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు . అలాగే నర్వ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. క్రిస్టియన్ సోదరులకు ముందస్తుగా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని క్రిస్టియన్ సోదరులు,నాయకులు,అధికారులు శాలువాలు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ అనురాధ, మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్ ,మున్సిపల్ చైర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రిని కలిసిన ...
అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు



వనపర్తిరూరల్ : తెలంగాణ ప్రభుత్వ అధికార నివాసం ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను వనపర్తికి చెందిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ వారి బృందం శుక్రవారం మర్యాదగా ఉపముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవిని పెద్ద ఎత్తున భారీ మెజారిటీతో గెలిపించాలని, అందుకు అం దరూ సహకరించాలని అన్నారు. ఐక్యవేదిక చేసిన కార్యక్రమాలు అడిగి తెలు సుకుని ఆయనను అభినందించారు. ఆయనతోపాటు కోఆర్డినేటర్ గడ్డం శ్రీనివాసులు శివకుమార్ రాములు కళ్యాణ్ భారత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీది దుర్మార్గపు పాలన

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

నవతెలంగాణ - వనపర్తి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దుర్మార్గపు పాలనను అందిస్తోందని, ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల పక్షాన నిలదీసే ఎంపీలను పార్లమెంటు, లోక్సభ, రాజ్యసభ నుంచి బయటకు నెట్టివేసి చట్టాలను ఆమోదించుకోవడం సబబు కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ ఘాటుగా విమర్శించారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌకులో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లోక్ సభ ,రాజ్యసభలో పార్లమెంటు సభ్యులను 146 మందిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. డీ. జబ్బార్ , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో బీజేపీ ఎంపీ ఇచ్చిన పాసులతో పార్లమెంటులోకి చొరబడి పొగ బాంబు లేసి నిరసన తెలుపడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు బయట కూడా నిరసన తెలిపారన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ దీనిపైన సమగ్ర విచారణ జరపాలని పార్లమెంటు భవనానికి భద్రత లేదన్నారు. పార్లమెంటుకు భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో పార్లమెంటు లోక్ సభలో నుంచి 146 మంది ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం కేంద్రర ప్రభుత్వ నియంతృత్వ పోకడలను బట్టబయలు చేసిందన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయమన్నారు. ఎవరైతే పార్లమెంటులోకి పోవడానికి అనుమతి ఇచ్చి పాసులు ఇచ్చి పంపించారో వారిపై ఎ లాంటి చర్యలు లేకపోవడం దుర్మార్గమన్నారు. పాసులు ఇచ్చిన ఎంపీని సస్పెండ్ చేయాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతని సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. కానీ ఈ పార్లమెంటు భద్రతకు ముప్పు వాటిల్లేలా చేసిన వ్యక్తిని వదిలిపెట్టి ప్రశ్నించిన వాళ్లను 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. భద్రత గురించి రాజ్యం గురించి గొప్ప గొప్ప దేశభక్తి గురించి గొప్ప గొప్ప మాటలు మాట్లాడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హెూం మినిస్టర్ అమిత్ షా లు కనీసం భద్రాతపై నోరుమేదుప లేదన్నారు. అంటే బిజెపి ఎంపీలు చేస్తే నిమో తప్పు కాదని, వారి తప్పును తప్పని అన్నందుకు సస్పెండ్ చేస్తారా? ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం? ఇది నియంతృత్వం కాబట్టి దీన్ని తీవ్రంగా ఖండిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు . అందులో భాగంగా వనపర్తి లో కూడా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పరమేశ్వర చారి, ఉమా ,శాఖ కార్యదర్శి గంధం గట్టయ్య, బీసన్న సిపిఎం నాయకులు బి. కురుమయ్య జి .బాలస్వామి, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, నందిమల్ల రాముడు, సాయి లీల, రవి, డి బాలరాజు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణిత దినోత్సవం


అలంపూర్‌లో..


వీపనగండ్లలో..


వనపర్తిలో...

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలోని రేడియంట్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల ఆవరణంలో శుక్రరవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ గద్దె కౌసల్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొబ్బిలి షణ్ముఖి హాజరై శ్రీనివాస రామానుజన్ చేసిన గణిత శాస్త్ర సేవలను గణితంలో తాను అందించినటువంటి సేవలను, ప్రతిభా విశేషాలను విద్యార్థులకు వివరించారు. కౌసల్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే గణిత శాస్త్రంపై అభిరుచిని ఏర్పాటు చేసుకొని చదువుకున్నట్లయితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆమె విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులు బి.శంతయ్య, పీ. రామేశ్వరిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సృజనాత్మకత ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నదన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని డాపో డీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను విద్యార్థులు నిర్వహి ంచుకున్నారు. విద్యార్థులచే గణిత శాస్త్రజ్ఞుల చరిత్రలను, పజిల్స్‌ను, ప్రయోగాల ద్వారా వివరించడం జరిగింది అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అల్లరింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ కళ్యాణి, మాసం, రాజేశ్వరి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం ప్రఖ్యాత గణిత శాస్త్ర అపర మేధావి శ్రీనివాస రామానుజన్ అయ్యర్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని కళాశాల ఏజీఎంసీఎస్. రాముడు అధ్యక్షతన ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా అధ్యాపకులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ తన మేధో సంపతితో ప్రపంచ గణిత శాస్త్రవేత్తలలో ఒకరిగా నిలిచి భారత కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలపడం జరిగిందని అన్నారు. నేటి విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని గణిత శాస్త్రాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని నేటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు మదన్ మోహన్, సృజన, సుధారాని, డి. రాజు, రామా చంద్రయ్య, రఘువీర్ కుమార్, వెంకటరాణి, వేణుగోపాల్, ఎం. రాముడు నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీని వాసులు, షేక్షవాలి, తిరుపతన్న విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

విపక్ష ఎంపీల సస్పెన్షన్‌కు నిరసిస్తూ..
యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



పెబ్బేరు : పార్లమెంటులో విపక్ష ఎంపీల సస్పెన్షన్‌కు నిరసనగా శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ సభలో చోటు చేసుకున్న భద్రత వైఫల్యం పై బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించారు ,ప్రస్తుతం దేశంలో అరాచక పాలన కొనసాగుతుందని, ఈ భద్రత వైఫల్యం పై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన విపక్ష ఎంపీలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. మొత్తం 146 మందిపై వేటు పడింది. దీనిని నిరసిస్తూ పెబ్బేరు మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కార్వాకుల వెంకట రాములు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్వాల సాయి తేజ గౌడ్, గంధం రాజు, సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధూపం సర్వేశ్, వెంకటేష్ సాగర్ ,సురేందర్ గౌడ్ మండల్ ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, ఎన్ఎస్‌యూఐ టౌన్ ప్రెసిడెంట్ నరేష, యూత్ నాయకులు గంధం అంజి, అశోకు, మహేష్, సతీష్ తదితరులు పాల్గొ న్నారు.

శ్రీ సాయి స్కూల్‌లో సూపర్ మైండ్స్ ఎక్స్పో



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు సూపర్ మైండ్స్ ఎక్స్పోలో భాగంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మాథ్స్, సైన్స్ ,సోషల్ విషయాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లు తయారు చేసి వివరించారు. ఈ సూపర్ మైండ్స్ ఎక్స్పో ను జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ ప్రారంభించారు. విద్యార్థుల ప్రాజెక్ట్‌లను తిలకించి వారి ప్రదర్శన చూసి అభినందించారు. ఇలాంటి సూపర్ మైండ్స్ ఎక్స్పో ద్వారా పిల్లల సృజనాత్మక ఆలోచనలను పెంపొందుతాయని అన్నారు. ఇందులో సేంద్రియ వ్యవసాయం, కిడ్నీ పనితీరు,గుండె పనితీరు,డ్రిప్ ఇరిగేషన్,ఆరోగ్యం - పరిశుభ్రత,ఆమ్ల వర్షాలు, చంద్రయాన్ - 3,లేజర్ సెక్యూరిటీ సిస్టం, లావా, నీరు పరిశుభ్రం, స్వచ్ భారత్,కాలుష్యం, మని బ్యాంక్,ఇండియన్ కరెన్సీ, మ్యాథ్స్ మ్యాజిక్ ట్రిక్స్, మ్యాజిక్ డైమండ్స్,క్విజ్ బోర్డ్,సోలార్ సిస్టమ్,జీవో 69 నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల,ఎర్త్ రొటేషన్,జల చక్రం,నారాయణపేట రైల్ స్టేషన్, అయోధ్య రామాలయం, కాశీ, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ కు సంబందించిన వ్యాకరణం మోడల్స్, పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలు సంబంధించిన ప్రాజెక్ట్ లతో పాటు మొత్తం145 ప్రాజెక్ట్‌లు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగర్జున్ రెడ్డి ,పాఠశాల నిర్వాహకులు శేషమ్మ, గోవర్ధన్ రెడ్డి, సురేందర్ నాథ్, మురళీధర్, కరస్పాండెంట్ సాయిలీల, ఉపాధ్యాయ బృందం బాలప్ప, భగవంత్ రెడ్డి,హెచ్. నర్సింహా, అమీనా, సునీల్ రెడ్డి, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి టీ20 టోర్నమెంట్ ప్రారంభం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో టి20 వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ కౌన్సిలర్ బి వెంకటేష్‌లు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆటోలోనైనా గెలిచేది ఒకటే టీం అని, గెలుపు ఓటములు సహజమని, గేమ్‌లో ఏ గొడవలు చేయకుండా ఎవరూ గెలిచినా ఎవరూ ఓడిన అందరూ సంతోషంగా వ్యవహరించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ టెన్నిస్ బాల్ టోర్నమెంట్‌లో మొత్తం 40 టీంలు పాల్గొంటాయని, ఏడు రోజులపాటు ఈ ఆటలు కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సుమిత్ర యాదగిరి , జయసుధ మధు గౌడ్ , చీరల సత్యం , విభూతి నారాయణ, లక్ష్మి , రవి యాదవ్ , మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ డీ వెంకటేష్ , ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్యం, సుక్కరాజు , తిరుపతయ్య , ఆర్ అండ్ బీ రవి సాగర్ , లతీఫ్ , అస్లం తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు గౌరవం ప్రారంభం



ఆత్మకూరు : ఆత్మకూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం అమ్మకు గౌరవం చంటి పిల్లలకు తల్లిపాలు ఇచ్చే గదిని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.గదిని వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ మేడిశెట్టి రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి రమేష్ , రాముని నీలేష్ ,కల్వ రాఘవేంద్ర ,సూరం పల్లి నవీన్ కుమార్ ,పవన్ కుమార్, వై రామ్మో హన్, రాముని అర్చన, పి సుమశ్రీ, ఆత్మకూరు వాసవీ క్లబ్ ,వాసవీ, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన



అలంపూర్ : వికసిత్త సంకల్ప భారత్ యాత్రలో భాగంగా శుక్రవారం అలంపూర్ మండలంలోని ర్యాలంపాడులో క్యాతూర్ ప్రాథమిక వైద్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ, షుగర్, క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, నిర్మూలనపై ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులకు బీపీ, షుగరు కు సంబంధించిన పరీక్షల నిర్వహించి అందుకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూబ్రాసర్దార్, ఏంఎల్ హెచ్ పి, శివకుమార్, హెల్త్ సూపర్వైజర్ అక్కమ్మ హెల్త్ అసిస్టెంట్ బాలిస్వరయ్య శెట్టి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి అంజలి, ఏఎన్ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో.. వంటసామాగ్రి దగ్ధం

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వీర రాఘవ గ్రామంలో శుక్రవారం పింజరి ఖాజా ఇంటిలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇంట్లోనీ వంట సామాగ్రి, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం కలిగి ఉంటుందని ఖాజా పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.



ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ముందు ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వంగూరు



అధికారులు సమన్వయంతో ప్రజల యొక్క సమస్యలను గుర్తించి పరిష్కరించినట్లయితే రాజకీయ నాయకులను అయిన మాకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. గతంలో మన నియోజకవర్గంలో ఏ విధంగా పాలన సాగిందో నాకు తెలియదు కానీ ఇన్ని రోజులు ఒక లెక్క ఇకనుంచి మరో లెక్క అని ఆయన అన్నారు. పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కు చెందినవారు మరియు రైతుల యొక్క సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులకు సూచించారు. గతంలో అధికార పార్టీ అహంకారంతో కాంగ్రెస్ జడ్పిటిసి చాంబర్ ప్రారంభించకుండా ఎన్నో ఆటంకాలకు గురిచేసినప్పటికీ సమయం వస్తది లే అని వేచి చూశామని గుర్తు చేశారు. పదవులు ఎప్పుడు కూడా శాశ్వతం కాదని అందుకని విర్రవుగదని అన్నారు. శుక్రవారం జడ్పిటిసి సాంబారును ప్రారంభించారు. తుమ్మలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆరోగ్య మిత్రలో పని చేస్తున్నటువంటి కృష్ణయ్య గతంలో రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యేకు వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు జడ్పిటిసి కేవీవిన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి పాండురంగారెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,రంగారావు సర్పంచులు పాల్గొన్నారు.

పార్లమెంట్లో బిజెపి నిరంకుశ పాలన : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను నియంతృతంగా వ్యవహరిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధానంగా పార్లమెంట్లో నిరంకుశంగా బిజెపి వ్యవహరిస్తున్న తీరును నిర్వహిస్తూ వామపక్షాల వాదులు ప్రజాతంత్ర శక్తులు ముక్తకండంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు అశోక్, శ్రీనివాస్ జిల్లా నాయకులు పొదిలి రామయ్య తారా సింగ్ సత్యనారాయణ, శివ కురుమయ్య, శివరాం, రాఘవేందర్ మధు తదితరులు పాల్గొన్నారు

తహసిల్దార్లు రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించండి

నవ తెలంగాణ- కందనూలు

రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిషరించాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తాసిల్దార్లను రెవిన్యూ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ యంత్రాంగమంతా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ధరణి, రిజిస్ట్రేషన్లు, భూసేకరణ, రెవిన్యూ సమస్యలు తదితర అంశాలపై తాహసిల్దార్లు, డీటీలు రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... రెవెన్యూ సంబంధ దరఖాస్తులపై వెంటనే పరిషార చర్యలు చేపట్టాలన్నారు. ధరణి, టీఎం-33 ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ ఉన్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిషరించాలని సూచించారు. జీఎల్ఎం సక్సేషన్, మ్యుటేషన్ల దరఖాస్తుల ఫైళ్లు వెంటనే సమర్పించాలన్నారు. ఫైళ్లను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో భద్రపరచాలన్నారు. భూముల సర్వే వచ్చిన దరఖాస్తులను సర్వే, విచారణలు త్వరితగతిన పూర్తి చేసి అర్హులకు పట్టాల జారీకి చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిషరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. తన లాగిన్లు నేటి వరకు 1000 ధరణి ఫిర్యాదులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వాటిలో కూడా తను పరిష్కరించాల్సినవి కేవలం 500 మాత్రమే ఉన్నాయని తాహసిల్దార్ల వద్దనే దరఖాస్తుల పెండింగ్ సమస్యలు అధికంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ ఆర్డీఓ రామ్ రెడ్డి, కల్వకుర్తి ఆర్డీవో ఈడియం నరేష్, ధరణి ఆపరేటర్ సంపత్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఈ విభాగం సూపరెంటెంట్ కార్తీక్ కుమార్,డిటి బాలరాజ్, ఎస్ఐసి మేనేజర్ హర్షత్, తాసిల్దారులు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ- తెలకపల్లి

బాలల హక్కుల పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని వారి హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కమ్మ రెడ్డి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుల్తాన్, ఉప సర్పంచ్ జానకిరామ్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి వార్డు సభ్యులు, షీటీం , కోనేరు, డిసిపి నిర్వాహకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు..

స్పెషల్ డ్రైవ్ పెట్టి వెహికల్ చెకింగ్ చేస్తాం.

నవతెలంగాణ కందనూలు

ప్రతి పోలీస్ స్టేషన్ ఏరియా లో స్పెషల్ డ్రైవ్ పెట్టి వెహికల్ చెకింగ్ చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించి అట్టి వాహనలు సీజ్ చేసి వారి పైన కఠినమైన చర్యలు తీసుకోనబడును. చిన్న పిల్లలు వాహనాలు నడిపిన మరియు వారికి వాహనాలు ఇచ్చిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోనబడును. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా, త్రిబుల్ రీడింగ్, రాంగ్ రూట్ నడిపే వాహనాలు నడిపిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోనబడును. అతి వేగాన్ని అదుపుచేయడంకోసం స్పీడ్ గన్ లను (కల్వకుర్తి, ఆచంపేట, నాగర్ కుర్నూల్) ఏరియా లో పెట్టడం జరిగింది. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, సగం నెంబర్ వున్న వాహనాలు మరియు సరైన నెంబర్ లేనటువాటి వాహనాలను గుర్తించి అట్టి వాహనాలను సీజ్ చేసి యాజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోబడును.డిసెంబర్ 31 తేది వరకి పైన చూపబడిన అంశాలను సవరించుకోగలరు.జిల్లాలో ప్రమాదం జరుగు స్థలాల(%దీశ్రీఖుఎఎ ంజూశ్రీం ం ్శ్రీ ాజూశ్రీం%)ను గుర్తించి సంబంధిత శాఖలతో కలసి ప్రమాద స్థలాలు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను గుర్తించి నివారణచర్యలు తీసుకుంటాం.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వట్టెం శేఖర్ చిన్న లక్ష్మయ్య వయస్సు 42 శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇతనికి భార్య ఒక కూతురు వికలాంగుడైన కుమారుడు ఉన్నారు, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచి మల్లికార్జున నాయక్ వారి కుటుంబాన్ని ఓదార్చి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో కలివిడిగా ఉంటూ మంచి సహాయం చేసే గుణం కలిగిన వ్యక్తి ఒక్కరి మనసుల్లో ఉన్నటువంటి వ్యక్తిగా ఈరోజు చనిపోవడం జరిగింది ఇది ఆ కుటుంబానికి తీరని లోటుగా భావిస్తున్నాను అని ఆయన తెలిపారు కార్యక్రమంలో లేట్ల ప్రశాంత్ వట్టెం బాల నారాయణ వట్టెం వెంకటయ్య వట్టెం రాములు లేట్ల ఉదయ్ లేట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- అచ్చంపేట

చారగొండ మండలం మర్రిపల్లి గ్రామ గండికోట అంజయ్య బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడి గాయాలు తగిలాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదుకుంటామని అండగా ఉంటామన్నారు. మనోధైర్యం కల్పించారు. అనంతరం కొంత ఆర్థిక సాయం అందజేశారు.



అచ్చంపేట నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలుగా గెలుపు

- పాలకుర్తి ఎమ్మెల్యేను సన్మానించిన అచ్చంపేట ఎమ్మెల్యే



నవ తెలంగాణ- అచ్చంపేట

నియోజకవర్గంలోని వంగూరు మండలం దిండి చింతపల్లి గ్రామానికి. శ్రీమతి యశస్విని రెడ్డి ,వరంగల్ జిల్లాలోని పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆయన సతీమణి అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధలు హైదరాబాదులోని ఆమె ఇంటికి వెళ్లి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంఎమ్మెల్యేలుగా గెలుపొందారు కొడంగల్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి ,అచ్చంపేట ఎమ్మెల్యేగా వంశీకృష్ణ ఇలా నియోజకవర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఎమ్మెల్యేగా గెలుపొందారు.దీంతో రాష్ట్రంలో అచ్చంపేటకు ప్రసిద్ధిగాంచిందిగా చర్చించు కుంటున్నారు. ఎమ్మెల్యేలు సన్మానించిన వారిలో వంశీకృష్ణ కుమారుడు డాక్టర్ చిక్కుడు యశ్వంత్ ఉన్నారు.

అధికారుల పని తీరుపై కలెక్టర్ హర్షం



నవ తెలంగాణ- కందనూలు

2023 సాధారణ ఎన్నికలను విజయవంతం చేసిన అధికారుల పని తీరుపై జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను కూడ చాలెంజ్ గా తీసుకుని పనిచేయాలని అధికారులకు పులుపునిచ్చారు. కలెక్టరేట్ సమీపంలోని వంశీకన్వేన్షన్ గార్డెన్ లో కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులకు గెట్ టుగెదర్ సమావేశం నిర్వహించి ఎన్నికల విజయోత్సవ సభను నిర్వహించారు. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో జరిగిన శాసనసభ 2023 ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన అధికారులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ ల, యంపీడీవో లతో పాటు ఇతర శాఖల అధికారులను ఉద్దేశించి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మాట్లాడారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వాటి నుంచి నవంబర్ 30వ తేదీ వరకు పోలింగ్, ఈనెల 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి అధికారుల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన రిటర్నింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని నాగర్ కర్నూల్ అచ్చంపేట కొల్లాపూర్ మూడు నియోజకవర్గాల పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి ప్రజలకు సరైన సమాచారంతో తమ మాధ్యమాల ద్వారా అనుసంధానంగా వ్యవహరిస్తూ ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా అందరు అధికారులు సమన్వయంతో పని చేయడం వలనే అసెంబ్లీ ఎన్నికలు విజయవంతం అయ్యాయని చెప్పారు. ఒకరికిమరోకరు సహకరించుకుని పని చేసిన అధికారులకు పేరుపేరునా ఆయన అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇదే స్పూర్తితో జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించేలా పనిచేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఎస్ పి వైభవ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్ లు కుమార్ దీపక్, కే సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎలక్షన్ సెక్షన్ సూపర్డెంట్ జాకీర్ అలీ, డిటి బాలరాజ్, రఘు, కలెక్టర్ సీసీ ఖాజా మైనుద్దీన్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. అందులో భాగంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకులు అంజయ్య మెండే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అంద చేయడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాఖీ, అధ్యాపకులు వనిత, రామకృష్ణ, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ ప్రాథమికోన్నత పాఠశాల జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జయంతిని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన క్విజ్ కార్యక్రమం నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పచ్చిపాల సుబ్బయ్య మాట్లాడుతూ గణితం అంటే గణన కాదు సృజనాత్మక ఆలోచన అని శ్రీనివాస రామానుజన్ కొనియాడారని తెలియజేశారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గణితము జీవితంలో ప్రతి చోట తారాసపడుతుందని తెలియజేశారు ఉపాధ్యాయులు జహంగీర్ వెంకట్ స్వామి సుధారాణి రంజిత్ కుమార్ పాల్గొన్నారు

తెలకపల్లి : ప్రతి వ్యక్తి జీవితం నిత్యం గణిత శాస్త్రంతో ముడిపడి ఉందని కేకే రెడ్డి పాఠశాల సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సిపల్ డి ప్రభాకర్ లు అన్నారు. శుక్రవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి మరియు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం గణిత శాస్త్ర ప్రాముఖ్యతను తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అదేవిధంగా స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, సలహాదారులు, కె రఘురాం రెడ్డి, ప్రిన్సిపల్స్ డి ప్రభాకర్, ఉపాధ్యాయులు పాష, అనిత, కిషోర్, స్మిత, గోపాల్, మహారాజు, కురుమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల :ఉప్పునుంతల మండల కేంద్రంలో శుక్రవారం గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణిత ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ హనుమంత్ రెడ్డి మరియు శ్రీ లక్ష్మా రావు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, గణితంలో వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల విద్యార్థులను ఐదు గ్రూపులుగా చేసి గణిత క్విజ్ పోటీని నిర్వహింపజేశారు.పోటీలో ఎం. పూజ,సమీరా గ్రూప్ ప్రథమ స్థానంలో, టి. అరవింద్ గ్రూప్ ద్వితీయ స్థానంలో మరియు శ్రీకాంత్ గ్రూప్ తృతీయ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రములను అందజేశారు.ఈ కార్యక్రమం అంతా గణిత ఉపాధ్యాయులు శ్రీ హనుమంత్ రెడ్డి మరియు శ్రీ లక్ష్మారావు పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాసమూర్తి, సత్యనారాయణ, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, కమలేకర్ నాగేశ్వర్ రావు మరియు అజీమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు : జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం గా మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ స్కూల్ లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ,క్విజ్ ప్రోగ్రాం మరియు డాన్స్ మరియు స్పీచ్ కార్యక్రమాలు నిర్వహించి శ్రీనివాస రామానుజన్ బర్త్ డే సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి రఫీ ,నాగరాజు,హబీబా ,స్వప్న, భార్గవి ,లిఖిత , మెహరాజ్, స్వాతి, లక్ష్మి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్ర ప్రావీణ్యుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగిందని గణిత సూత్రాలు, గణిత ముగ్గుల పోటీ,క్విజ్ , పాటల, ఉపన్యాసాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. మద్దిలేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి. పి.సువర్ణ చంద్రమౌళి జె.పద్మ ప్రవీణ్ కుమార్ , పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి .ఎన్. పార్వతమ్మ శ్రీమతి వి. స్వాతి, శారద , .షాహిన్ బేగం, .సరళా దేవి, శ్రీ కే. దేవయ్య శ్రీ కె. వెంకటస్వామి గౌడ్, శ్రీ రాఘవేందర్ ,శ్రీ వెంకట శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా లిటిల్ బర్డ్స్ స్కూల్, పెద్ద కారు పాముల ఉన్నత పాఠశాలలో, అక్షిత స్కూల్లో కూడా గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు, తెలిపారు.

ఊరుకొండ : విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుండి చక్కటి అలవాట్లు అలవర్చు కోవడంతోపాటు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ లాంటి గొప్ప గణిత శాస్త్రవేత్త అడుగుజాడల్లో నడవాలని ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండ పేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి.. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు హబీబా ఉన్నిసా బేగం, చంద్రశేఖర్, పత్యా నాయక్, శ్రీనివాసరావు, యాదయ్య గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.





సాంప్రదాయంగా ఆ రక్షిత (అనాథ) పిల్లల వివాహం



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ లోనీ అరక్షిత (అనాథ) దీపిక మల్లేశ్వరిల వివాహము శుక్రవారం హిందూ సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించినట్లు జ్ఞానేశ్వర వాత్సల్య ఆశ్రమ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం తెలిపారు. జ్ఞానేశ్వర్ వాత్సల్య మందిర్ కమిటీ సభ్యులు ఎంపిక చేసినవధు,వరులతో దీపిక,సతీష్ రెడ్డి, మల్లేశ్వరి కిరణ్ కుమార్ రెడ్డిలతో వేద మూర్తులైన బ్రాహ్మణులు పట్నం సురేష్ శర్మ అర్చక బృందంతో వేదమంత్రచరణల మధ్య వివాహాని ఘనంగా నిర్వహించారు. వివాహ క్రతువును శాస్త్రోక్తంగా జరిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ దంపతులు నూతన వివాహ దంపతులను అక్షింతలతో ఆశీర్వదించారు.నాగర్ కర్నూలు మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, ప్రముఖులు,అధికారులు శ్రేయోభిలాషులు ఆశ్రమ దాతలు కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.అరక్షిత బాలుర ఆశ్రమ నిర్వాహకులు దొడ్ల నారాయణరెడ్డి, దేవాలయ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, పోలిశెట్టి లక్ష్మీ శేఖర్ వరలక్ష్మి, దొడ్ల ఇందుమతి, వరలక్ష్మి శ్యాంసుందర్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, జ్ఞాన వికాస భారతి సభ్యులు, జ్ఞానేశ్వర్ వాత్సల్య మందిర్ కమిటీ సభ్యులు,దాతలు, నాగర్ కర్నూల్ జిల్లా,వివిధ పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో పతకాలు సాధించాలి

నవతెలంగాణ- కందనూలు

కామారెడ్డి లో జరుగనున్న రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పోటీల కొరకై ఈనెల 17వ తారీఖున కల్వకుర్తి సమీపానగల సిబిఎం కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో 20 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు అండర్ - 16 ,అండర్ -18, అండర్ -20 బాలబాలికలు మరియు మెన్ అండ్ ఉమెన్ కేటగిరీలల్లో పరుగు పోటీల్లో పాల్గొనబోయే 20 మంది క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు గారు తన చేతుల మీదుగా అసోసియేషన్ స్పాన్సర్ చేసిన స్పోర్ట్స్ కిట్ ను ప్రధానం చేశారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ..... జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు , సభ్యులు శివ కుమార్ ,శ్రీకాంత్ శేఖర్, హైమావతి,విష్ణులు అలాగే క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు,సంయుక్త కార్యదర్శి పరశురాం, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి లతో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

నవతెలంగాణ- అచ్చంపేట



పట్టణం లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి నిర్వ హణకు ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు ఉత్స వాల నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని నిర్వాహకులు కౌన్సిలర్‌శివ తెలిపారు.ఆలయానికి 25000. విరాళం. పట్టణంలోని వెంక టేశ్వర స్వామి ఆలయానికి బృంగి జ్యోతి , రాజ శేఖర్ దంపతులు 25000 విలువ చేసే డోలు, గంటా విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రసాద్ స్వామి, తదితరులు ఉన్నారు .

ఘనంగా పి.వి రావు వర్ధంతి



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూలే మేఘరాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతి రేకంగా అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నేత పీ వి రావు అని. అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నారా చంద్రబాబు గారు మాలల పై కక్ష గడ్డి తన ఓటు బ్యాంకు రాజ కీయాల కోసం అన్నదమ్ములుగా ఉన్నటువంటి. ఎస్సీల మధ్య చిచ్చుపెట్టాలని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ అంశంపై అప్పటి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు విధానాలకు వ్యతిరేకంగా అప్పటి రాష్ట్ర అధ్య క్షుడు పివి రావు సుప్రీంకోర్టులో కేసు వేయగా ఎనిమిది మంది సుప్రీంకోర్టు జడ్జిల ధర్మసనం ఏపీలో ఎస్సీ వర్గీకరణ చెల్లదని 2004లో కేసు కొట్టి వేశారని తెలిపారు. కార్యక్రమంలో మూలె రాముడు, బిజ్జ వెంకటేష్, ములే చిరంజీవి, ములే గోపాలకృష్ణ, బోడ చెన్నకేశవులు, ములే శివశంకర్, బోడ శేఖర్, ఏటూరి రామకృష్ణ, రమణ, రవి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణితా దినోత్సవం

నవ తెలంగాణ అచ్చంపేట



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని పలు పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా బాణాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన ంగా నివాళులు అర్పించారు. గణిత ఉపాధ్యాయుడు శంకర్ ను శాల ువాతో సన్మానించారు. రామానుజన్ జీవిత చరిత్రపై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చైతన్యమై గణితశాస్త్రంలో ప్రతిభ ఘనపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బౌరమ్మ, లక్ష్మణ్ సింగ్, నరేష్ నాయక్, సూర్య కళ, రమేష్ విద్యార్థులు ఉన్నారు.

నవతెలంగాణ 4
జోగులాంబ గద్వాల
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

పోలీస్ యూనిట్ లోగోను ఆవిష్కరించిన ఎస్పీ



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా పోలీస్ యూనిట్ లోగాను శుక్రవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోగోలో సురక్ష అహర్నిశం అంటే రాత్రి పగలు,శాంతి భద్రతలను కాపాడుతున్న సందేశాన్ని ఇస్తుందని , ఇందులో ఉన్న ఆలివ్ కొమ్మ శాంతికి చిహ్నంగా చూపిస్తుందని పేర్కొన్నారు. 12 స్టార్ లను 12 పోలీస్ స్టేషన్లుగా అభివర్ణించారు. కృష్ణానది తెలంగాణ రాష్ట్రంలో మొదటగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో తంగేడి గ్రామం వద్ద కలుస్తున్నందున కృష్ణ బిడ్జ్, కృష్ణానదిని సూచిస్తూ లోగోను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కే.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిఐ లు రామ్ లాల్, రాజేందర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో వెనుకబడిన.. విద్యార్థులపై దృష్టి పెట్టాలి : ఎంఈఓ



అలంపూర్ : చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టా లని ఎంఈఓ అశోక్ కుమార్ ఉపాధ్యాయులకు సూచి ంచారు.శుక్రవారం అలంపూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామ ప్రాథమిక పాఠ శాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చదవటం, రాయటంలో వెనుకబడిన విద్యార్థులను అభివృద్ధి చేసుకోవాలని, విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్ప కుండా వచ్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచి ంచారు. విద్యార్థుల స్థాయిని పరీక్షించేందుకుగాను పుస్తక పఠనం చేయి ంచారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, ఉపాధ్యాయులు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

ఐదో తరగతిలో ప్రవేశానికి.. దరఖాస్తుల స్వీకరణ

- జనవరి 6న చివరి తేదీ
- ఫిబ్రవరి 11న ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష
- ఉత్తమ ప్రమాణాలతో విద్యాబోధన
- కొండాపూర్ గురుకుల ప్రిన్సిపాల్ ఎం. రాజారాం



ధన్వాడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు ఇటీవల ప్రకటన జారీ చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో చేరేందుకు అర్హులు కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు. జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించి, ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష నిర్వహిం చనున్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదుతున్న విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష అనం తరం మెరిట్ ప్రాతిపదికన విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో సీటు కేటా యిస్తారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఆయా సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తోంది.

కార్పొరేట్‌కు దీటుగా విద్యా బోధన..

ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని గురుకులాల్లో కార్పొరేట్ విద్యకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యా యులు బోధిస్తారు. సీటు సాధించిన విద్యార్థికి ఉచిత వసతి, భోజనం, యూనిఫారం, పాఠ్య పుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పిస్తారు.

ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష..

2024 ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుంది. వంద రూపాయలు చెల్లించి ఆన్ లైన్ లో tgcet.cgg.gov.in వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసు కోవాలి. గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగిన వెలికి తీస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. దీంతో సీటు సాధించేందుకు విద్యార్థుల మధ్యన తీవ్రమైన పోటీ ఉంటుంది. ఒక్క ఫోన్ నంబర్ ఆధారంగా ఒక్క దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టడీ సర్టిఫికేట్/బోనఫైడ్ దరఖాస్తుతో పాటు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది.

పరీక్ష విధానం ఇలా..

ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఓఎంఆర్ షీట్ విధానంలో వంద మార్కులకు ఉంటుంది. పరీక్ష పత్రం ఇంగ్లీషు/తెలుగు మీడియంలో ఉం టుంది. తెలుగు (20 మార్కులు), ఇంగ్లీషు(25 మార్కులు), గణితం (25 మార్కులు), మెంటల్ ఎబిలిటీ (10 మార్కులు), పరిసరాల విజ్ఞానం 20 మార్కులు ఉంటాయి. ప్రశ్నలు నాలుగో తరగతి స్థాయిలో ఉంటాయి. అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్ కేటగిరీ ఆధారంగా గురుకుల సీటుకు ఎంపిక చేస్తారు.

ఉత్తమ ప్రమాణాలతో బోధన..

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే గురుకుల పాఠశాలల ప్రధాన ఉద్దేశం. ఉత్తమ ప్రమాణాలతో విద్యా బోధన చేస్తున్నాం. కార్పొరేట్ విద్యకు దీటుగా ఇక్కడ విద్యా బోధన ఉంటుంది. విద్యార్థుల ఆసక్తి అనుగుణంగా ప్రోత్సాహం అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం. గురుకులాల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు నేడు దేశ విదేశాలలో ఉన్నతంగా స్థిరపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో గురుకుల సీటు రావడం విద్యార్థులకు ఒక వరంగా భావించాలి.

- ఎం. రాజారాం, ప్రిన్సిపాల్,
గిరిజన గురుకుల పాఠశాల/కళాశాల (బాయ్స్)
కొండాపూర్, ధన్వాడ మండలం,
నారాయణపేట జిల్లా.

ప్రతిపక్ష లోక్‌సభ సభ్యుల సస్పెన్షన్..

అప్రజాస్వామికం

- వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్లో ప్రతిపక్ష లోక్‌సభ సభ్యులను సస్పెన్షన్ విధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వామపక్ష పార్టీలు విమర్శించాయి.ఎంపీల అక్రమ సస్పెన్షన్ నిరసిస్తూ శు క్రవారం స్థానిక వైఎస్ఆర్ చౌరస్తాలో సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు చరిత్రలోనే అత్యధికంగా 142 మంది ఎంపీలను అ ప్రజాస్వామిక పద్ధతుల్లో సస్పె న్షన్ విధించడం దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని ఎద్దేవాచేశారు. పార్లమెంట్ భద్రత వైఫల్యం పై సమగ్ర దర్యాప్తు కోరిన ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెన్షన్ విధించడమే కాకుండా పార్లమెంటు సభ్యులను బహిష్కరి ంచడం అనాగరిక చర్య అని విమర్శించారు. పార్లమెంట్లో భద్రతా వైఫల్యానికి కారణమైన దుండగులకు పాసులు జారీ చేసిన ఎంపీని విడిచిపెట్టి ప్రశ్నించిన ప్రతిపక్ష ఎంపీలను సభ నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ఎంపీలని పార్లమెంట్ నుంచి బహిష్కరించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అన్నారు. పొగ బాంబు కు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించకుండా, బాధ్యులపై సమగ్ర విచారణ జరపకుండా సభ్యులను సస్పెండ్ చేయడం అనాగరిక చర్యని అన్నారు. దేశభక్తి , దేశ సమగ్రతపై నీతులు వల్లించే బీజేపీ పాలకులు ప్రజాస్వామ్య సౌధంపై జరిగిన దుండగుల దాడిపై దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశం అనేక రకాల రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక సంక్షోభాలను ఎదుర్కొంటుందని వాటి గురించి సమగ్రంగా చర్చించాలని, ఈశాన్య రాష్ట్రాలలో జాతుల మధ్య పోరా టంలో ఎంతో మంది అమాయకులు అన్యాయంగా బలవు తున్నారని, ఇలాంటి ప్రధానమైన సమస్యలపై చర్చించ కుండా ప్రశ్నించకుండా సభ్యులను సస్పెన్షన్ విధించడం ప్రభుత్వ రాచరిక విధానానికి నిదర్శమని ఆరోపించారు. పార్లమెంటు సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేసేంతవరకు కు పోరాటం చేస్తామని , ఈ పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం,సీపీఐ జిల్లా కార్యదర్శి లో ఏ వెంకటస్వామి , బీ. ఆంజనేయులు సీపీఎం పట్టణ కార్యదర్శి నరసింహ, సీఐటీయూ నాయకుడు శివ, సీపీఎం నాయకులు మజ్జిగ ఆంజనేయులు, రామకృష్ణ , తిరుపతి , బాలు , రామకృష్ణ , పరుశురాముడు, గజేంద్ర , రాజేష్ , ఇన్సాఫ్, రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు సాధుతుల్లా ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శి ప్రవీణ్ , సీపీఐ నాయకులు నరేష్ , శేషన్న, తిమ్మప్ప , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి

- సామాజిక కార్యకర్త, విశ్లేషకురాలు దేవి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని సామా జిక కార్యకర్త, విశ్లేషకురాలు దేవి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమిటీ హాల్లో శుక్రవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో హక్కుల పరిరక్షణ - మహిళా సాధికారత పై జిల్లా కార్యదర్శి ఏ.నర్మద అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక కార్యకర్త విశ్లేషకురాలు దేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్న తరుణంలో ఇంకా వివక్షకు గురవుతున్నారని, మహిళల పట్ల చులకన భావన చిన్నచూపు చూపడం సరికాదని అన్నారు. మహిళ లకు సరైన విద్యను అందించాలని, వారి నైపుణ్యాన్ని బట్టి అన్ని రంగాలలో కుటుంబ సభ్యులు ప్రోత్సహి ంచాలని అన్నారు. ఆ రకంగా ప్రోత్సహించడం వల్ల అన్ని రంగాలలో మహిళల శరవేగంగా ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవి ధంగా లింగ వివక్ష చూపించరాదని, స్త్రీ, పురుషులు ఇద్దరిని సమానంగా ప్రోత్సహిం చాలన్నారు.విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో మహిళలను సమానంగా చూడాలని, ఇప్పటికి సమాజంలో పురుషాధిక్యత ఎక్కువ, తక్కువ అనే తేడాలు ఉన్నాయనిచ, ఏదైనా అనుకోని సంఘటన జరిగితే దానికి బాధ్యులుగా మహిళను చూపిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు కారణ మైన పురుషులపై చర్యల విషయంలో తడబడు తున్నారని వాపోయారు. ఇంకా సమాజంలో మహిళ లపై దాడులు నానాటికి పెరిగిపోతున్నాయని , వీటిని అరికట్టాలని, ఇందులో స్త్రీ పురుష సమా నత్వం పై అవగాహన పెంపొందించాలన్నారు. ఇంకా సమాజంలో మహి ళను ద్వితీయ శ్రేణి పౌరురాలుగా చూస్తున్నారని, ఇది మంచి లక్షణం కాదని అన్నారు. అలాగే ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ గతంలో సతీసహ గమనం ఉండేదని, దానిని పోరాటాల ద్వారా రూపు మాపారని, సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా, మహిళలకు ముందుకు సాగాలంటే సమాన హక్కుల పరిరక్షణకు పోరాటాల వైపు రావాలని పిలుపు నిచ్చారు.అలాగే గట్టు జెడ్పీటీసీ బాసు శ్యామల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఆ రకంగా వచ్చిన నాడే మన హక్కులు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మదా , జిల్లా నాయకులు ఏమేలమ్మ , రజిత, పద్మ, రాములమ్మ , ప్రణీత , లలిత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ సిగ్గుచేటు



నారాయణపేటటౌన్ : పార్లమెంటు భద్రతపై ప్రశ్నిస్తున్న 170 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేయడం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సిగ్గుతో తలదించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామారెడ్డి, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు హన్మేష్ చారి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్నలు విమర్శించారు. శుక్రవారం వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌవరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుండగులు డియర్ గ్యాస్ తో పార్లమెంట్లోకి బీజేపీ ఎంపీ ఇచ్చిన పాస్ తోనే ప్రవేశించారని, పాస్ జారీ చేసిన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలకపాటి సభ్యులు మాత్రమే పార్లమెంటులో ఉండాలనే పద్ధతి నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు పరాకాష్టగా శుక్రవారం ఎంపీల సస్పెన్షన్ వేటుని దుయ్యబట్టారు. ఎంపీల పై వేసిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ , బీ.బాల్‌రామ్, సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా నాయకులు కాశీనాథ్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) నాయకులు బొమ్మన్‌పాడ్ బలరాం, దస్తప్ప, అశోక్, నరహరి, ప్రజాపంథా నాయకులు నరసింహ, కిరణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గణిత దినోత్సవ వేడుకలు



ఊట్కూర్‌లో..



నారాయణపేట టౌన్‌లో..

ఊట్కూర్ : గణిత దినోత్సవం సందర్భంగా మండలంలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు నిర్వహి ంచిన వివిధ కార్యక్రమాలు ఆలోచింపచేసేలా, ఆకట్టుకునేలా నిర్వహి ంచారు. మెమరీ టెస్ట్, వివిధ పజిల్స్, ఉపన్యాసాలు, గణితం గొప్పతనం తెలిపే పాటలతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది అనంతరం. ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రామానుజన్ గణితం కి చేసిన కృషిని, వారు రాసిన తీయారిలని, 1729 నంబర్ ప్రాశస్త్యాన్ని వివరించారు. మానవ దైన్యందిన జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యత ను, తరగతి గది లో విద్యార్థులకు సాధారణంగా గణితంపై ఉండే భయంను ఇష్టంగా మార్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ సునీత, వెంకటప్ప, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ (కాంపిటీషన్) నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ వి.కిరణ్ గౌడ్ బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతి టీ.సాహితీ గ్రూప్, రెండో బహుమతి మహమ్మద్ ఖాదర్ గ్రూపులకు సహకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం ఉషా, శశికళ, రేణుక, సాయిలు పాల్గొన్నారు.

పారదర్శకంగా కేసుల విచారణ చేపట్టాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పారదర్శకంగా విచారణ చేపట్టి ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సమావేశ హల్‌లో పోలీసు స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులతో ఎస్పీ నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్ కేసులను ప్రాపర్ గా ఇన్వెస్టిగేషన్ చేసి న్యాయధికారులతో సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలని సూచించారు. ఈ సదర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలు పూర్తయినందున పోలీస్ అధికారులు వ్యవస్థీకృత నేరాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నమోదైన ప్రతి కేసులో పారదర్శకం, లోతైన విచారణ చేపట్టాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల వారీగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను, యూఐ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో యూఐలో ఉండడానికి గల కారణాలను పరిశీలించి కేసులను ఛేదించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలను, నమోదైన ఫోక్సో కేసు వివరాలను పరిశీలించి ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంటేస్టేడ్ కేసులు కోర్టు ట్రయల్స్ నడిచే సమయంలో సాక్షులను పకడ్బందీగా బ్రీఫ్ చేస్తూ ఎప్పటికప్పుడు కేసులకు సంభందించిన విషయాలను బాధితులకు అప్డేట్ చేస్తూ కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని మరింత పెంచాలని సూచించారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు , ఫోక్సో కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల కేసులను ఛేదించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు తగిన ప్రణాళిక రచించి ముందుకువెళ్లాలని ఆదేశించారు. దొంగతనాల కేసులలో నిందితులను లోతుగా విచారించాలని, వీలైనంత త్వరగా ఆయా కేసులను ఛేదించాలని ఆదేశించారు. అందుకు సీసీ కేమరాలని పరిశీలించాలని, ఎక్కడైనా పని చేయని సీసీ కెమెరాలు ఉంటే వెంటనే రిపేర్లు చేయించి నిఘా కోసం ఏర్పాటు చేయాలని సూచించారు. సంబంధిత గ్రామాలలో కాలనీలలో , కమ్యూనిటహాల్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఆయా కేసులకు సంబందించి ఎఫ్ ఎస్ ఎల్, రిపోర్ట్స్, అరెస్ట్ లు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెలలో నిర్వహించబోయే లోక్ అదాలత్‌లో రాజీ పడేందుకు అవకాశం ఉన్న కేసులను గుర్తించాలని, అలాగే బాధితులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు. డీఎస్పీలు లు కే. సత్యనారాయణ, వేంకటేశ్వర రావు, సీఐ లు రామ్ లాల్, రాజేందర్, జనార్ధన్, ఎస్సైలు విజయ్ కుమార్, హరి ప్రసాద్ రెడ్డి, పర్వతాలు, శ్రీనివాసులు, విజయ్ భాస్కర్, మల్లేష్, కుర్మయ్య, గోకరీ, సురేష్, జయ ప్రసాద్, రమేష్, శ్రీనివాస రావు ఐటీ సెల్ ఎస్సై సునీత తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో నూరు శాతం జర్మనేషన్ రావాలి

- మండల అభివృద్ధి అధికారి రమణారావు



ఉండవల్లి : నర్సరీలోనూ నూరు శాతం జర్మినేషన్ రావాలని మానవపాడు మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపోతులపాడు, చిన్నపోతులపాడు, చిన్నపాడు గ్రామా లను సందర్శించి అక్కడ నర్సరీలోని జరుగుతున్న పనులను పరిశీలించారు. నాణ్యతమైన మట్టి ద్వారా మొక్క ఎదిగేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకు ఫిల్లింగులో మట్టినింటి పనులు పూర్తి చేసి విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి పదివేల మొక్కలు తగ్గకుండా పెంచాలని, స్థానిక అధికారులు చొరవ తీసుకొని నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. నర్సరీలోనూ పనులు జరిగే విధానంపై రికార్డులో నమోదు చేసి రిజిస్టర్ ఏర్పాటు చేయాలని , ఎప్పటి పనులు అప్పుడు పరిశీల నిమిత్తం అధికారుల తనిఖీలు చేస్తారని పేర్కొన్నారు. అనంతరం పెద్దపోతులపాడు గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందే విధంగా పరిశీలించి రికార్డులను పరిశీలించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా సెంటర్లు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, వన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

గట్టు : మండలంలోని బోయాల గూడెం గ్రామం సర్పంచ్ భర్త వీరేష్ గౌడ్ గత వారం రోజుల క్రితం ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స అనంతరం వారి స్వగృహానికి చేరుకున్న విషయం తెలుసుకొని జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, గట్టు ఎంపీపీ జే. విజయ్ కుమార్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఖాసీం, ముకన్నా,బోయ నాగరాజు,బడేసాబ్, కమ్మరి రఘు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పాతపల్లిలో భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ

- ఎర్రజెండాలతో ఎరుపుమయంగా పాతపల్లి



ధన్వాడ : నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం పాత పల్లి గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా , పీడీఎస్, యూ పీవైఎల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉత్సాహంగా విద్యార్థిని, యువజనులు, ప్రజలు ఎర్రజెండాలు చేత భూని డప్పుల ప్రదర్శన కోలాటం అరుణోదయ సాంస్కృతిక కళారూపాలతో ప్రదర్శన నిర్వహిస్తూ నినదించారు.వీధులన్నీ ఎరుపుమయంగా మారాయి. గ్రామ కూడలిలో షహీద్ భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటుచేసిన దానిని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గు మ్మడి నరసయ్య ఆవిష్కరించారు. అన ంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్య వక్తలుగా విచ్చేసిన సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ, ప్రధానవక్తలు ఎస్ఎల్ పద్మ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భగత్ సింగ్ బ్రిటిష్ వారి దోపిడీ పాలన వ్యతిరేకిస్తూ 1919 లో జలియన్వాలాబాగ్ సంఘటనకు స్పందించి తెల్లవాడిపై తన మిత్రులతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తుద ముట్టించాలని, పరాయి పాలన అంతం కావాలని ప్రతిజ్ఞ చేశారు. 1929 లీసి దోపిడీ అని చేవేతకు వ్యతిరేకంగా ప్రజా సేఫ్టీ బిల్లును తెచ్చినటువంటి బ్రిటిష్ ఢిల్లీ పార్లమెంటులో వ్యతిరేకిస్తు వినిపించుటకై పొగ బాంబును విసి రాడు. అందుకు ఆయనకు నాటి ప్రభుత్వం నిర్బం ధించి ఉరిశిక్ష విధించారు. 23 ఏళ్ల చిన్న వయసులో ఉరికంభమెక్కి ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. 78 ఏళ్ల భారత స్వతంత్రం నేటికీ సామ్రాజ్యవాద పడగనిడలో పరిపాలిస్తున్నారన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం , అణిచివేత పెరిగిపోతున్నాయని అన్నారు. తెల్ల దొరలు పోయిన నల్ల దొరలు దేశ సంపదను అనుభవిస్తున్నారన్నారు. అందరికీ దేశంలో సంపద అందటం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువకులకు కనీస ఉపాధి , ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని వాపోయారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం కులమత విదేశాలను రెచ్చగొట్టి లబ్ది పొందాలని ప్రయత్నిస్తుందన్నారు. ఫాసిస్టు విధానాలు అవలంబిస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా విద్యార్థి, యువకులు , యువజనలు, స్వేచ్ఛ స్వతంత్రాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికి మరో స్వతంత్ర పోరా టానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పీ వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్ , పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పీ. రామకృష్ణ హాజరై మాట్లా డారు. ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ రాము , డివిజన్ కార్యదర్శులు సలీం, కాశీనాథ్ , పీఓడబ్ల్యూ నాయకులు శారద , జయమ్మ , బిజ్వార్ సర్పంచ్ సావిత్రమ్మ ,సర్పంచ్ జీ. కృష్ణయ్య , సీనియర్ నాయ కులు టేరప్ప, వై నరసింహ, వై రాజు, పీ వై ఎల్ ఈశ్వర్, ఇఫ్ట్ నాయకులు కిరణ్ , రామాంజనేయులు , చెన్నప్ప, నాయకులు భగవంతు, యాదగిరి , తిరుమలేష్ , సిద్ధు, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు భాస్కర్, ప్రతాప్, నాయకులు బాలు , అజయ్ , గోవర్ధన్ , నరసింహ , వై రాజు , రాధమ్మ , కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో.. జెడ్పీ చైర్ పర్సన్ సరిత



గట్టు : మండలంలోని చింతలకుంట గ్రామం ఆంజనేయస్వామి జాతర , మౌలాలీ తాత ఉర్సు సందర్భంగా ఆంజనే యస్వామి వారిని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య దర్శించుకుని తేరుకు పూజాలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతలకుంటడికే, భీమయ్య, సాయన్న, వీరన్, గోవర్ధన్, జనార్ధన్, జంబయ్య,ఆనంద్ గౌడ్, వీరేష్ స్వామి, మిల్లు ఈరన్న, శేషాద్రి, యర్సన్ దొడ్డి గోవింద్, రాజు, రామకృష్ణ, ఆంజనేయులు, నందిన్నె వెంకటేష్, రాఘవేంద్ర, రాజు, మహేష్, నరసింహులు, గడ్డం శ్రీను, రాము, మద్దిలేటి, ఈశ్వర్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణ పేట

శనివారం | డిసెంబర్ 23,2023 | www.navatelangana.com

క్రైస్తవులకు క్రిస్మస్ దుస్తుల పంపిణీ

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో శుక్రవారం క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, నాగర్ కర్నూల్ ఆర్డీఓ రాంరెడ్డి క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం సర్వ మతాలకు ప్రాధాన్యం ఇస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు పాల్ రాజ్, క్రిస్టఫర్, నాయకులు విజయ్ కుమార్, శామ్యూల్, కావలి శీను, తదితరులు పాల్గొన్నారు.



మృతిని కుటుంబ సభ్యులను పరామర్శా

నవతెలంగాణ- అచ్చంపేట

అమ్రాబాద్ మండలం మొల్క మామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి సంపత్ కుమార్ నిన్న రాత్రి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న సి బిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రాబాద్ జడ్పిటిసి సభ్యురాలు డాక్టర్ అనురాధ శుక్రవారం వారి స్వగృహానికి వచ్చి మృత దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు ఉన్నారు.



జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వాయిదా

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జనవరి 18,19, మరియు 20 తేదీలలో జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈనెల చివరలో నిర్వహిస్తున్నటువంటి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వాయిదా వేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించి జనవరిలో నిర్వహించబోయే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు సిద్ధంగా ఉండాలని అన్నారు..

25న మద్దిమడుగులో సత్యహరిచంద్ర పూర్తి నాటకం

నవ తెలంగాణ అచ్చంపేట

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటి మద్దిమడుగు ఆంజనేయ స్వామి ఆలయం లో ఆంజనేయ స్వాములు ఇరుముడి కార్యక్రమం నేటి నుంచి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. 26వ తేదీ వరకు దీక్ష మాల విరమణ ఉత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ వారి ఆర్థిక సహాయంతో డిసెంబర్ 25న ఆలయ ప్రాంగణంలో అచ్చంపేట తాలూకా కళాకారుల చేత ఉచితంగా శ్రీ సత్య హరిచంద్ర నాటకం ప్రదర్శించడం జరుగుతుందని కళాకారుడు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసయ్య యాదవ్ శుక్రవారం తెలిపారు. భక్తులు , వారి కుటుంబ సభ్యులు ఉచిత హరిచంద్ర నాటకం ప్రదర్శనను తిలకించగలరు.

ఊరూరా అంబేడ్కర్ విగ్రహాల ముందు.. మనుస్మృతిని దహనం చేద్దాం..!

- సమసమాజాన్ని స్థాపిద్దాం

కులనిర్మూలనా పోరాట సమితి పిలుపు .

నవ తెలంగాణ- అచ్చంపేట

నిమ్న జాతులు వేదాలు చదువరాదని, వినరాదని, చదివితే నాలుకలు తెగ్గోయాలని, వింటే చెవుల్లో సీసం కరిగించి పోయాలని మనుస్మృతి శాసించింది. నిమ్న జాతులు పైకొచ్చే అవకాశం లేకుండా అణగదొక్కబడేందుకు కారణమైన మనుస్మృతిని ఒహిరంగంగా తగులబెడుతున్నానని మహారాష్ట్ర లోని మహద్ గ్రామంలో 1925 డిసెంబర్ 25 నాడు వేలాది మందిని సమీకరించి వారి ముందు మనుధర్మ శాస్త్రాన్ని తగులబెట్టారు. ఆ మహాను భావుని ఆశయాలు కొన సాగింపులో భాగంగా మనమంతా కలిసి డిసెంబర్ 25.న ఊరురా.. అంబేద్కర్ విగ్రహల ముందు మనధర్మ శాస్త్ర ప్రతులను కాలబెడుదామని కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కమిటి సభ్యులు ముద్దునూరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మన్ననూర్ గ్రామం లోని అంబేద్కర్ గ్రంథాలయం. లో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . మనుధర్మ శాస్త్ర నియమాలు ఈ ఆధునిక భారత దేశంలో కూడా మూడు పూవులు ఆరు కాయలుగా విరజిల్లుతూ, దళితుల జీవితాలను అతలాకుతలం చేస్తుందన్నారు. సెంట్రల్ యూనివర్శిటి లో పరిశోధన చేస్తున్న రోహిత్ వేములను కులం పేరుతో దూషించడమే కాకుండా, పందులను కాసుకుని బతికే తక్కువ కులం కొడుకులకు ఉన్నత చదువులెందుకని నానా దుర్భాష లాడి, చివరికి మానసిక వేదనకు గురి చేయడం వలన తన స్టడీ రూంలోనే ఉరి వేసుకుని చనిపోయాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలికను కామాందులు వెంటబడి తరుముతుంటే దేవుని గుడిలో దాక్కున్నా కూడా వదలకుండా రేప్ చేసి చంపేశారు. అగ్రకులాలు ఏర్పాటు చేసుకున్న మంచి నీటి కుండలోని నీరును త్రాగినందుకు రాజస్థాన్ రాష్ట్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇందర్ మేఘవాల్ అనే విద్యార్థిని అతిధారుణంగా కొట్టి చంపారు. .కంచికచర్ల కోటేశు నుండి కల్వకోలు నామాల బాలస్వామి వరకు అగ్రకుల అహంకారులైన మనువాదులు ఎన్నో దారుణ మారణ కాండలు సృష్టించినా అడిగే దిక్కు లేకుండా పోయిందన్నారు.అందుకే మనమంతా కలిసి మనువాదుల ఎత్తుగడలను ఎండగడుతూ... మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేద్దామని ఈ సంధర్భంగా ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లాలోని అంబేద్కర్ అభిమానులు,ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉపాధ్యాయాలు,దళిత,కుల సంఘాల నాయకులు, మేధావులు వందలాదిగా పాల్గొని విజయ వంతం చేయలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విలేఖరుల సమావేశంలో కులనిర్మూలనా పోరాట సమితి నాగర్ కర్నూలు జిల్లా నాయకులు మంతటి పర్వతాలు, ఎడ్ల సుల్తాన్, పెరుముల అనంతరాములు, సురేష్ లు ఉన్నారు .

ఘనంగా గణిత దినోత్సవం..



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు. నిర్వహించారు. ఈ సందర్భంగాబాల బాలికలు నిజ జీవితంలో గణితం, సులువు గా గణితం మొదలగు అంశాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్‌కు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ- ఇటిక్యాల

67వ ఎస్ జి ఎఫ్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి బాస్కెట్ బాల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్ల ఎంపికలు పాఠశాల క్రీడా సమైక్య ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ జట్లను ఎంపిక చేయు విధానంలో లిజోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం జరిగినది.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎంపికలో 10వ తరగతి విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి , ధర్మారెడ్డి తన అద్భుతమైన ప్రతిభను కనపరిచి ఎంపిక కావడం పట్ల లిపాఠశాల కరస్పాండెంట్ వీర గోవర్ధన్ రెడ్డి గారు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు ప్రిన్సిపల్ నందిని కేని అభినందించారు.ఈనెల 28 29 30 తేదీలలో హైదరాబాద్ హయత్ నగర్ లో జరిగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టీంలో పాల్గొనబోతున్నాడని పాఠశాల యాజమాన్యం తెలియపరిచారు.ఈ సందర్భంలో కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకొని క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం మరియు నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ అలవర్చుకుంటారని తెలియజేశారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం,

పత్తి కొనుగోలు నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి శ్రీకృష్ణ జిన్నింగ్ రైస్ మిల్, నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరి, పత్తి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా శ్రీకృష్ణ జిన్నింగ్ పత్తి మిల్ లో పత్తి కొనుగోలు పై రైతులు, అధికారులతో చర్చించారు.పత్తి రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు వల్ల రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పత్తిని పండించే రైతులకు ఆధార్ అథెంటికేషన్ బ్యాంకు లింకేజీ చేసుకునేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. పత్తిమిల్లులో పనిముట్లు పనితీరును సదుపాయాలను తనిఖీ చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2023-24 సంవత్సరంకు జిల్లాలో సాగు చేయబడిన పత్తి దిగుబడులను అంచనావేసి కనీస మద్దతు ధర రూ.7,020గా నిర్ణయించబడిందన్నారు. జిల్లాలో 16 సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఇప్పటివరకు 501 మంది రైతులతో 18224.17 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 67 లక్షల 51 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని మార్కెటింగ్, సిసిఐ అధికారులు కలెక్టర్ కు వివరించారు.జన్నింగ్ మిల్లులో నిల్వ ఉన్న పత్తిని, ప్రాసెసింగ్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.పత్తి కొనుగోళ్ల ప్రక్రియపై రైతులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలు లేవని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో సహకార సంఘం ఆధ్వర్యంలో 176 కొనుగోలు కేంద్రాలు ఐకెపి ద్వారా 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నేటి వరకు 4063 మంది రైతులతో 26 వేల 991 మెట్రిక్ టన్నుల వరి ధానాన్ని కొనుగోలు చేయడం జరిగిందని 15 కోట్ల రూపాయలు రైతుల కోట్లు జమ అయ్యేలా చూడడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు, సూచనల మేరకు అధికారులు పనిచేయాలన్నారు. రైతులకు పాసు పుస్తకాలు లేనట్లయితే వ్యవసాయ అధికారుల ధృవీకరణ పత్రాలను పరిగణలోకి తీసుకుని వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రైతులకు డబ్బులు వెంటనే చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సీతారామారావు, మార్కెటింగ్ ఎడి బలమణి, సీసీఐ అధికారి ఫిరోజ్, డిసిఒ పత్య నాయక్, డీఎస్ఓ స్వామి కుమార్ డి ఎం సివిల్ సప్లై బాలరాజ్, మిల్ల్ యాజమాన్యులు, రైతులు తదితరులు ఉన్నారు.





జిల్లాలో పని ప్రదర్శన సూచి ఆధారంగానే జేపీఎస్ ల రెగ్యులరైజేషన్

• జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ వనపర్తి

జిల్లాలో పని ప్రదర్శన చూసి ఆధారంగానే జీపిఎస్ రెగ్యులరైజేషన్ ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ తెలిపారు. వనపర్తి జిల్లా పరిధిలోని అంకుర్, అన్నారం తాండ, గోపులాపూర్ తాండ, చింతకుంట, గ్రామ పంచాయతీలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, తడి పొడి చెత్త నిర్వహణ గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్యం పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి కార్యదర్శులకు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వాటరింగ్ డే లో పాల్గొని మొక్కలకు నీళ్ళు పట్టి నాటిన ప్రతి మొక్క పెరిగేలా జాగ్రత్తలు వహించాలని సంబంధిత కార్యదర్శులను ఆదేశించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పని ప్రదర్శన సూచి ఆధారంగానే రెగ్యులరేషన్ ఉంటుందని తెలియజేశారు. అనంతరం చికెపల్లి గ్రామ పంచాయతీలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ చేయనందున పంచాయతీ సెక్రెటరీ కి మెమోను, ఏపీఓ, టి ఏ లకు షోకేస్ జారీ చేశారు. పాన్గల్ మండలం బహదూర్ గూడెం గ్రామ పంచాయతీలో విధులకు హాజరు కాని పంచాయతీ కార్యదర్శికి మెమోను, టి ఏ కు షోకేస్ నోటీసులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఈ సందర్శనలో డిపిఓ సురేష్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు పంచాయతీ, టి ఏ లు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



టి20 టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి %ు%20 టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. వనపర్తి పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో -20 టెన్నిస్ బాల్ టోర్నమెంట్ టాస్ ఎగరేసి, క్రికెట్ ఆడి మ్యాచ్ను ప్రారంభించారు. ఈ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ మ్యాచ్ లో 40 టీంలు పాల్గొంటాయని, ఈ మ్యాచ్ 7 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ మ్యాచ్ లో పాల్గొంటున్న ఆటగాళ్ల కు శుభాకాంక్షలు తెలుపుతూ ఏ గేమ్ లో పాల్గొన్న గెలిచేది ఒకటే టీం మాత్రమేనని, గెలుపు ఓటములు సహజం గా, సమానంగా స్వీకరించాలన్నారు. కావున గేమ్ లో ఏ గొడవలు చేయకుండా ఈ మ్యాచ్ లో ఎవరు గెలిచినా అందరు సంతోషంగా ఉండాలని వనపర్తి జిల్లా పేరును నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర, యాదగిరి, జయసుధ, మధు గౌడ్, చీర్ల సత్యం, విభూతి నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ సుక్కరాజు తిరుపతయ్య ఆర్ బి రవి సాగర్ లతీఫ్ అస్లం మసూర్ అలీ నరేష్ సాగర్ ఈశ్వర్ గౌడ్ కార్తీక్ అల్తా నాసిర్ హమీద్ మెట్రో బాబ్జి రంగం రమేష్ పజాల్ రఘు యాదవ్ కంచరవి జంగిడి రాజు నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక స్పృహతో యుటిఎఫ్ పని చేస్తుంది

టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే జంగయ్య

నవతెలంగాణ వనపర్తి

ఉపాధ్యాయ సమస్య పరిష్కారం కోసమే పోరాడటమే కాకుండా సామాజిక స్పృహతో టి ఎస్ యుటిఎఫ్ పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన టిఎస్ యుటిఎఫ్ కార్యకర్త తారునాయక్ సంస్కరణ సభ శుక్రవారం రాత్రి ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు ఎస్.రవిప్రసాద్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జంగయ్య తో పాటు రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా అనారోగ్యంతో గాని, అనుకొని ప్రమాదంలో కానీ మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడానికి సభ్యులకు ఆరు లక్షల రూపాయలు తమ సంఘం నుంచి అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్ కోసం పని చేసే వారిని, అలాంటి కుటుంబాలు వీధిలో పడకుండా ఉండాలని ఉద్దేశంతో వారికి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. విద్యారంగంలో నూతన వరవడిలతో ఎఫ్ఎల్ఎం ఉన్నతి కార్యక్రమాలతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పాఠ్యాంశాలు బోధించడానికి ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దీంతో సకాలంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు సిలబస్ కూడా పూర్తవుతుందని ఫలితంగా ఫలిత ఆశించిన ఫలితాలు నెరవేరుతాయి అన్నారు. కార్యక్రమంలో ఆయన భార్య భార్య మాధవికి ఆరు లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పి యం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్,సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ ,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అర్.కృష్ణ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎ న్.వెంకటేష్ తో పాటు ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,ఎ.ఎం.ఓ మహానంది,జి.హెచ్ యం. చంద్రశేఖర్, జెవివి నాయకులు నరేందర్, కెవిపిఎస్ నాయకులు డి రాధాకృష్ణ యుటిఎఫ్ నాయకులు బి వెంకటేష్ ,శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప, లక్ష్మణ్ నాయక్ లక్ష్మణ్ గౌడ్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





భూ సేకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి

భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాజెక్టుల వారీగా ఇంకా సేకరించాల్సి ఉన్న భూసేకరణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ అయిన వాటికి వెంటనే అవార్డులు పాస్ చేసి లబ్ధిదారులకు సరైన పత్రాలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. తిరుపతి రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్. ఈ ఇరిగేశన్ సత్య శీలా రెడ్డి, ఈ. ఈ ఆర్డబ్ల్యూఎస్ మెఘా రెడ్డి, మధుసూదన్, సత్యనారాయణ గౌడ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ పరిధిలోని పనులు జాప్యం లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి

గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న పనులను చాప్టర్ లేకుండా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్సునందులాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి గ్రామ పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రామపంచాయతీలలో ఎస్ఆర్ఇజిఎస్, హరితహారం, నర్సరీ నిర్వహణ పారిశుధ్యం పనులపై మండలాలు వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని నర్సరీలలో సీజన్కు అనుగుణంగా పూల మొక్కలు, పండ్ల మొక్కలు వాణిజ్యపరమైన మొక్కలను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. దీర్ఘకాలిక మొక్కల పై కూడా దృష్టి సారించాలని సూచించారు.హరితహారం లో భాగంగా గ్రామాలలోని పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్ల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాటిన ప్రతి ఒక్క బ్రతికేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పనులపై అలసత్వం వహించకుండా , డ్రైన్ల మేనేజ్మెంట్ పరిశుభ్రత, దోమల, కీరకాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో ఏర్పడుతున్న తడి పొడి చెత్త నిర్వహణకు సెగ్రిగేషన్ షెడ్లను ఉపయోగించాలని అన్నారు. జిల్లాలోడికి గ్రామపంచాయతీలో చేపడుతున్న ఎస్బిఎం పనుల పురోగతిపై ఆరా తీశారు. ఓడిఎఫ్ మరియు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల కమ్యూనిటీ సోక్ పీట్ల పై వివరాలు, సోషల్ ఆడిట్ రికవరీలపై అడిగి తెలుసుకొని పురోగతి నివేదికను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, డిపిఓ సురేష్, డిఆర్డిఏ నరసింహులు, డి ఎల్ పి ఓ, జిల్లాలోని ఎంపీడీవోలు ఎంపీలు, ఏపీవోలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

